ప్రజాశక్తి
గురువారం 24 అక్టోబర్ 2024
5
శ్రీ సత్యసాయి

ప్రభుత్వం దృష్టికి వర్షం నష్టం నివేదికలు

కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాలకు సంబంధించి నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు కలెక్టర్ టీఎస్.చేతన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని కోర్ట్ హాలులో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాలపై నివేదికలు, ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 13, నుంచి 22వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా మడకశిర బ్రాంచ్ కెనాల్, హెచ్ఎన్ఎస్ 8 చోట్ల గండిపడిందన్నారు. మిగిలిన కాలవ ద్వారా 2 చోట్ల గండిపడిందన్నారు. వాటి మరమ్మతులు, చెరువుల పటిష్ఠత కోసం నిధులు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. వివిధ జాతీయ రోడ్లు, చెరువులు పటిష్ఠపరచడానికి ప్రభుత్వానికి రూ.2.55 కోట్లు అవసరమన్నారు. జిల్లాలో మొత్తం 10 మండలాల పరిధిలో 25 గ్రామాల్లో నష్టం జరిగిందన్నారు. 1279 హెక్టార్లలో వ్యవసాయం పంటలు, పండ్లతోటలకు నష్టం వాటిల్లిందన్నారు. పండ్ల తోటల నష్టం 54.21 హెక్టార్లలో జరిగిందన్నారు. ధర్మవరం డివిజన్లో 4 ఇళ్లు, కదిరిలో ఒకటి, పెనుకొండడివిజన్ పరిధిలో ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. వీటితో పాటు పలు రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. హిందూపురం పార్లమెంట్కు సంబంధించిన పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 153 లక్షల రూపాయలు నష్టం అంచనా వేశారన్నారు. భారీ వర్షాల కారణంగా ధర్మవరం పట్టణంలో 372 మగ్గాల గుంతకల్లోకి నీరు చేరిందన్నారు. రామగిరిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాక్షికంగా దెబ్బతినిదన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలు పడిపోవడం వల్ల సుమారు రూ.2లక్షల నష్టం వాటిల్లిందన్నారు. ఈ నష్టం అంచనా నివేదికల సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

వీడని వానగండం

◆ అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

◆ వరద ముంపు నుంచి బయటపడుతున్న ప్రాంతాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాను వాన గండం వీడటం లేదు. మరో రెండు రోజులు వర్షాలుండే అవకాశముందని జిల్లా కలెక్టర్లు ప్రకటించారు. ముఖ్యంగా అనంతపురం శివారు ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వినోద్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు జిల్లో పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఇప్పుడిప్పుడే మంపు ప్రాంతాలు తేరుకుంటున్నాయి. అంతలోనే మరో రెండు రోజుల వర్షాల హెచ్చరికతో సర్వత్రా గుబులు నెలకొంది. అనంతపురం నగర శివార్లలో పండమేరు ఉధృతితో పంటలు దెబ్బతిన్నాయి. వందల ఇళ్లు నీట మునిగాయి. కణేకల్ ప్రాంతంలో హగరి నదినీ నీటి ప్రవాహం ఉంది. కర్నాటకలో ఎగువ ప్రాంతాల్లో వర్షాలొస్తుండటంతో పెన్నా, చిత్రావతి నదుల్లోనూ నీరు ప్రవహిస్తోంది. దీంతో ఈ నదీ పరివాహక ప్రాంతాలల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు.

సాగుతున్న నష్టం అంచనాలు

ఎగువ ప్రాంతాల్లో పడుతున్న భారీ వర్షాలతో చెరువులు కుంటల్లో నీరు అధికంగా చేరడంతో జిల్లాలో పండమేరుకు, హగరి నదులకు వర్షాలు ఉధృతంగా పడుతున్నాయి. ప్రధానంగా పండమేరు అనంతపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో మొత్తం ఎనిమిది చోట్ల వరదల్లో ఇళ్లు నీట మునిగాయి. 365 ఇళ్లు నీట మునిగాయి. ఇందులో అనంతపురం నగర శివార్లలోని కళాకరుల కాలనీ, రామకృష్ణ కాలనీతోపాటు ఉప్పరపల్లి, బండమీదపల్లి గ్రామాల పరిధిలో నష్టం జరిగింది. ఏ మేరకు నష్టం జరిగిందన్నది ఇంకా అంచానలను అధికారులు వేస్తున్నారు. నీట మునిగిన ఇళ్లలోని వారికి మూడు సహాయక శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో ఇంకా 65 మంది ఉన్నట్టు కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. నష్టం అంచనాలు పూర్తయిన తరువాత డ్రై రేషన్ పంపిణీని చేపట్టనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఐదు మండలాల్లో వర్షాభావం

ఒకవైపు జిల్లాను వానలు ముంచెత్తుతుంటే ఇప్పటికీ వర్షాభావ పరిస్థితులున్న మండలాలుండటం గమనార్హం. అనంతపురం జిల్లా పరిధిలో 31 మండలాలుంటే ఐదు మండలాల్లో వర్షాభావం నెలకొంది. తాడిపత్రి, పెద్దపప్పూరు తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. యాడికి, గుత్తి, యల్లనూరు మండలాల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. తాడిపత్రిలో 84.7 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతమైతే 34.1 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయింది 59.7 శాతం తక్కువగా పడింది. తాడిపత్రిలో 119.6 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతమైతే 47.6 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. 60.2 శాతం తక్కువ పడింది. యల్లనూరు మండలంలో 121.8 మిల్లీమీటర్లు అవుతే 75.8 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. 37 శాతం తక్కువ పడింది. గుంతకల్లు మండలంలో 93.7 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతమైతే 40.6 శాతం తక్కువ పడింది. ఇలా ఇంతటి పరిస్థితుల్లోనూ వర్షాభావం నెలకొనడం గమనర్హాం.

రీ సర్వే సమస్యల పరిష్కారానికి కృషి : జెసి

పుట్టపర్తి రూరల్ : జిల్లాలో జరుగుతున్న రీ -సర్వే గ్రామసభలో రైతులతో అభ్యంతరాలను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ-సర్వేప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామసభల్లో సర్వే రికార్డులపై భూ యజమానుల నుండి ఆయా భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించాలన్నారు. ప్రస్తుతం రైతుల వద్దనున్న రికార్డుల ప్రకారం కాకుండా ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం సర్వే అనంతరం నమోదు చేసిన విస్తీర్ణాలను సరిచూసుకునే విధంగా రైతుల అనుమానాలను రెవెన్యూ. సర్వే అధికారులు నివృత్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ సర్వేయర్ ద్వారా సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కనగానపల్లి, సి.కె. పల్లి ముదిగుబ్బ తదితర మండలాల్లో సర్వేయర్ల తీరు మెరుగుపరచుకోవాలని విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రీ సర్వే కార్యక్రమంలో సమన్వయ సహకారాలు అందించాలని ఎలాంటి తప్పిదాలకు తావివ్వకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, పెనుగొండ ఆనంద్, ధర్మవరం మహేష్, కదిరి ఆర్డీవో శర్మతో పాటు జిల్లా సర్వే శాఖ అధికారి విజయశాంతి బాయి పాల్గొన్నారు.

భూ సర్వే సమస్యల పరిష్కారానికి గ్రామసభ

హిందూపురం : భూ సర్వే నిర్వహించినప్పుడు నష్టపోయిన రైతుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ వెంకటేశు, మండల సర్వేయర్ సురేష్ తెలిపారు. బుధవారం హిందూపురం రూరల్ మండలం కిరికెర గ్రామంలో భూ సర్వే సమస్యలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భూ సమస్యలు ఉన్నా వారు ధరఖాస్తు చేసుకుంటే, వాటిని పూర్తిగా పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధూర

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి నగర పంచాయతీ అభివృద్ధికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. పుట్టపర్తి పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా తాగునీటి సమస్య అధికంగా ఉందని ఎక్కడా అలాంటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగం పై ఉందని అన్నారు. సత్యసాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు నవంబర్ నెలలో ప్రారంభం కానున్నాయని అందుకు తగ్గట్లుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని సూచించారు. సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకల సందర్భంగా పుట్టపర్తి పట్టణంలో చేపట్టిబోయే అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ద్వారా అధికారులతో ఒక సమావేశాన్ని నిర్వహించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఉన్న ఆదాయం మార్గాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుక్కపట్నం రిజిస్టర్ ఆఫీస్ నుంచి మున్సిపాలిటీకి రూ. 4.5 కోట్లు స్టాంప్ డ్యూటీ కింద ఆదాయం రావాల్సిందని సకాలంలో అధికారులు వాటిని రాబట్టి పుట్టపర్తి పట్టణ అభివృద్ధికి వినియోగించుకోవాలని తెలిపారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పుట్టపర్తి ప్రగతి సాధించలేకపోతోందని అన్నారు. గతంలో మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి వాటి కోసం ఖర్చు చేసిన నిధులతో పాటు ఇంకా మిగిలిన నిధుల వివరాలను తనకు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనుల కోసం వచ్చిన నిధులు కూడా సకాలంలో ఖర్చు చేయకపోతే ఆ నిధులు వెనక్కి వెళ్లిపోతాయని తిరిగి ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో పనిచేస్తూ మృతి చెందిన మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. పలు సమస్యలను కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రత్నప్పచౌదరి, లక్ష్మణ్ రావు, వెంకటరమణమ్మ, నాగమణి, జయప్ప తోపాటు మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఇంజనీర్ స్వాతి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడుగుకో గుంత.. నిర్లక్ష్యం కొండంత..!

అధ్వాన్నంగా ఆర్అండ్‌బి రహదారులు - ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా..?

గుంతల మయంగా ఉన్న ధర్మపురం, రిలయెన్స్ రోడ్డు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని ఆర్అండ్‌బి శాఖ ఆధీనంలో ఉన్న రహదారులు అడుగుకో గుంతలా మారి అధ్వానంగా ఉన్నాయి. వాహన చోదకులు ఈ గుంతల్లో పడి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. అయినప్పటికీ ఆ శాఖ అధికారులు కనీసం గుంతలను పూడ్చే పనులను కూడా చేయడం లేదు. వాహన చోదకులు ఈ దారిపై ప్రయాణానికి నిత్యం నరకాన్ని చూస్తున్నారు. పట్టణంలో పెనుగొండ వైపు నుంచి బెంగళూరుకు వెళ్లే వాహనాల కోసం రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో బిఎస్‌టి పెట్రోల్ పంపు నుంచి పట్టుగుళ్ల మార్కెట్, రిలయన్స్ పెట్రోల్ బంక్, మున్సిపల్ కార్యాలయం ముందు నుంచి రహమత్ పురం సర్కిల్ మీదుగా ఆటో నగర్ మీదుగా బెంగళూరు రోడ్డును కలుపుతూ రోడ్డు వేశారు. ఈ రోడ్డు గతంలో గుంతల మయంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ గుంతల్లో నీళ్ల నిలబడిపోయాయి. దీంతో ఈ రోడ్డులో వాహనదారులు ప్రయాణించాలంటే వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. రిలయన్స్ పెట్రోల్ బంక్ నుంచి ధర్మపురం సర్కిల్ వరకు అడుగుకో గుంత ఉంది. చిన్నపాటి వర్షానికి ఈ గుంతల్లో నీళ్ల నిలబడుతున్నాయి. నిత్యం ప్రయాణించే వారికి అక్కడ గుంత ఉందని తెలుసుకుని జాగ్రత్త పడుతున్నారు. కొత్త వ్యక్తులు తెలియకు గుంతలో వాహనం దిప్పి కింద పడుతున్నారు. పలువురు గాయాలపాలయ్యారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం నుంచి బయటకు వచ్చి గుంతలను పూడ్చేలా మరమ్మతు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ఉపాధి నిధులతో రైతాంగ పనులు చేయించాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బత్తలపల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రైతాంగానికి, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులనే చేపట్టాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో నరసింహనాయుడు, తహశీల్దార్ స్వర్ణలతను వారి వారి కార్యాలయాల్లో వేర్వేరుగాల కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో వ్యవసాయ పనులు, రైతులకు ఉపయోగపడే పనులు కల్పించాలని కోరారు. ఉపాధి కూలీలకు పనిముట్లు గడ్డపారలు, గోళాలు, నీడ కోసం షామియానాలు అందజేయాలని కోరారు. ఉపాధి కూలీలకు ప్రమాదాలు జరిగితే వెంటనే వైద్యం అందించాలని, ఉపాధి కూలీలకు రోజువారి కూలీ 5వందల రూపాయలకి పెంచాలని డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని వాటికి మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. మాల్యవంతంలోని ఎస్సీ కాలనీలో మారెమ్మ గుడి, పెద్దమ్మ గుడి, ఓబులేష్ స్వామి దేవాలయాలకు పోయే రహదారి చాలా అధ్వానంగా ఉన్నాయని తెలిపారు. వేల్పుమడుగు,గంటాపురం, లింగారెడ్డిపల్లి, అనంతసాగ రం, వెంకటగారిపల్లి తదితర గ్రామాలలో రహదారులకు మరమ్మతు పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జింకా చలపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుళ్లాయప్ప,మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు చిన్న పెదన్న, మండల కార్యదర్శి నాగభూషణ, ఉపాధ్యక్షులు వెంకటప్ప, సహాయ కార్యదర్శి ఆదినారాయణ, నారాయణస్వామి, తాడిమర్రి మండల అధ్యక్షులు దాసన్న, సభ్యులు రామాంజినేయులు, లక్ష్మినారాయణ, ఓబులేసు, గంగాదేవి, గంగులమ్మ, నాగభూషణ, నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

రోడ్డు పనుల ప్రారంభంలో ఎమ్మెల్యే, తదితరులు

ప్రజాశక్తి - అగళి

పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయనిఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. బుధవారం అగళి మండలంలోని కసాపురం, రామనపల్లి, నరసంభూది, మధూడి, అగళి పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి మండల కన్వీనర్ కుమార్ స్వామి, జడ్పిటిసి ఉమేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి : జేసీ

పోస్టరు విడుదల చేస్తున్న జేసీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

వయోవృద్ధుల పోషణ, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో వయోవృద్ధులు , విభిన్న ప్రతిభావంతులు హిజ్రా, సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రసూల్‌తో కలిసి వయోవృద్ధుల పోషణ, సంరక్షణకు సంబంధించి తల్లిదండ్రులు వయోవద్ధుల పోషణ సంక్షేమ చట్టం- 2007 ఆంధ్ర ప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ నియమావళి- 2011 సంబంధించి రూపొందించిన అవగాహన అంశాల ప్రచార గోడ పత్రికలను కరపత్రాల ఫోల్డర్లను ఆవిష్కరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సీనియర్ పౌరులకు మెరుగైన వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలని వృద్ధుల జీవనాన్ని ఆస్తులను సంరక్షించే సముచిత యంత్రాంగాన్ని సంస్థాగతం చేయాలని తెలిపారు. వృద్ధులు దేశానికి మూల స్తంభం లాంటి వారిని సమాజంలోని ప్రతి ఒక్కరూ వారిని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ నిర్వహణ ఏర్పాటు చేయాలని వృద్ధాశ్రమాల ఏర్పాటు పర్యవేక్షణ నియంత్రణ ఉండాలన్నారు. జిల్లాలోని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలకు ఈ కరపత్రాలను పంపిణీ చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వయోవద్ధుల సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 14567 ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రసూల్, సిబ్బంది చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేస్తాం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

తుఫాను వల్ల నష్టపోయిన పంటల వివరాలు ప్రభుత్వానికి అందజేసి వారికి పరిహారం అందేలా చేస్తామని తహశీల్దార్ నటరాజు చెప్పారు. మండల పరిధిలోని పట్టణంలో ఈనెలలో కురిసిన అధిక వర్షానికి మండల పరిధిలోని పలు గ్రామాలను తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. వాటిపై నష్ట పరిహారం కొరకు నివేదికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని దర్శనమలలో నారాయణ నాయక్ శాంతమ్మల ఐదు ఎకరాల ద్రాక్ష తోట పూర్తిగా నష్టపోయారని, దాదాపు రూ. 20 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మల్లా కాలువలో ఒక ఎకరా మొక్కజొన్న పంటలో భయపరెడ్డి అనే రైతు రూ. 30 వేల వరకు నష్టపోయారని చెప్పారు. రేగాటి పల్లి గ్రామంలో 10 ఎకరాల వేరుశనగ పంటను నష్టపోయాడు. అదేవిధంగా గోట్లురు గ్రామంలో కమతం గంగన్న రెండు ఎకరాల వరి పంటను సాగు చేయగా వరదకు పూర్తిగా నష్టపోయారని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులలో హ్యాండ్లూమ్ అధికారి శ్రీనివాస్ నాయక్ తో పాటు తాను కూడా చేనేత కార్మికుల ఇళ్లల్లో మగ్గాలలో నీరు చేరింది పరిశీలించామని చెప్పారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్. లక్ష్మీనారాయణ, స్థానికనాయకులు జె.వి. రమణ, టి.అయూబ్ ఖాన్, స్థానిక మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం.బాబు. ముకుంద మాట్లాడుతూ స్థానిక మూడోడివిజన్ నందు మస్టర్ పాయింట్లు ఏర్పాటు చేయాలన్నారు. పిఎఫ్. ఈఎస్ఐ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఇఎస్ఐ హాస్పిటల్‌ను ధర్మవరంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ఓబులేసు. కమిటీ నాయకులు. ప్రసాదు, రామకృష్ణ, ఆదినారాయణ, శ్రీనివాసులు, పెద్దక్క, సూర్యనారాయణ, రమేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాలువకి గండి పడి వృధాగా వెలుతున్న నీరు

పెద్ద కాలువకు గండి

చిలమత్తూరు : చిలమత్తూరు పెద్ద కాలువకు మంగళవారం రాత్రి గండి పడింది. కర్నాటక నుండి కుషావతి నది ప్రవాహం పెరగడంతో నది నుండి చీలిక కాలువగా ఉన్న పెద్ద కాలువగా లాలేపల్లి వద్ద గండి పడింది. కాలువ ప్రవహించే ప్రతి సారి ఇక్కడ గండి పడటం పరిపాటిగా మారింది. దానిని ఇసుక మూటలతో తాత్కాలికంగా మరమ్మతులు చేసి మమ అనిపించడం పరిపాటే అని అన్నారు. ఇప్పటికైన ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గండిని పూడ్చకపోతే చిలమత్తూరు పెద్ద చెరువు మరవకొత్తపల్లికి నీరు చేరే పరిస్థితి ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం

చిలమత్తూరు : చెదురు ముదురు వర్షాల కారణంగా దెబ్బ తిన్న వేరుశనగ మొక్క జొన్న పంటలకు పంట నష్టపరిహారం అందజేయాలని కోరుతూ సిపిఎం ఆద్వర్యంలో వ్యవసాయశాఖ అదికారి వంశీకృష్ణకు రైతులు విపతిపత్రం అందజేశారు. ఈ మేరకు సిపిఎం నాయకులు ప్రవీణ్,రామచంద్ర మాట్లాడుతూ ఇటివలే కురిసిన అదిక వర్షాల వల్ల పంట చేతికొచ్చే సమయానికి పూర్తీగా దెబ్బతిన్నదని అన్నారు. సెప్టెంబర్‌లో కురవాల్సిన వర్షం కురవక పోవడం అక్టోబర్ లో అధికంగా రావటం తో వేరుశనగ,మొక్క జొన్న పంటలు కనీసం పశువుల మేతకూ పనికి రాకుండా పోయాయని అన్నారు. జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, రామచంద్ర, యుఎల్.నరసింహ, మంజు గోపాలప్ప, గంగరాజు, నరసింహ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

'ఉపాధి'లో అక్రమాల వెల్లువ

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండలంలో నిర్వహించిన ఉపాధి పనుల్లో పలు అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయి 2023, 24 సంవత్సరానికి గాను రూ. 3,99,68,000ల విలవైన పనులు జరిగాయి. ఈ పనుల సామాజిక తనిఖీల బహిరంగ సమావేశం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీ విజయేంద్ర ప్రసాద్, ఏపీడి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో రూ. 20 లక్షలు మాత్రమే దుర్వినియోగం జరిగిందని సామాజిక తనిఖీల్లో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నటరాజు, ఏపీవో నాగిరెడ్డి, పిఆర్ జేఈ నాగరాజు, జిల్లా విజిలెన్స్ అధికారులు రాజ్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఎస్‌ఐకు సన్మానం

ప్రజాశక్తి - గాండ్లపెంట

బదిలీపై వెళుతున్న ఎస్ఐ క్రిష్ణవేణిని సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో కదిరి రూరల్ సిఐ నాగేంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎన్నికల బదిలీల్లో తొమ్మిది నెలలు విధులు నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రంగనాయక్. జమేదార్ తిరుమలరెడ్డి, రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

భూ రీసర్వే సమస్యలపై గ్రామసభ

ప్రజాశక్తి - బత్తలపల్లి

భూ హద్దుల సమస్యలు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వేలో తలెత్తిన భూ రీసర్వే సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని తహశీల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సంగాల రెవిన్యూ గ్రామంలో భూ రీసర్వే సమస్యల పరిష్కారానికి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో రైతులకు చెందిన భూములను భూ రీసర్వే చేశారని వాటిలో సమస్యలు ఉంటే తవ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు.

గాండ్లపెంట : మండల పరిధిలోని మల్ల మీద పల్లి పంచాయతీలోని సాముచెనుబయలులో రీ సర్వే సమస్యలపై గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ బాబురావు మాట్లాడుతూ ఈ గ్రామసభళో 9 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జాఫర్, విఆర్ఒ బి. చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయం సర్వేయర్ సుధాకర్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-హిందూపురం

సినీ హీరో ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ అసుపత్రిలోని రక్త నిధి కేంద్రంలో అభిమానులు రక్తదానం చేసి తమ సేవా బావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి, నవీన్, లక్ష్మణ్, సాయి, మంజునాథ్, రాకేష్ రెడ్డి, తేజ, లేపాక్షి నవీన్ తదితర అభిమానులు పాల్గొన్నారు.

కార్యకర్తకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రానికి చెందిన కోతుల ప్రసాద్ వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న టిడిపి హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరు కంటి చంద్రశేఖర్, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి బుధవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ విషయాన్ని మంత్రికి ఫోన్లో వివరించగా ఆమె ప్రసాద్‌తో మాట్లాడారు. అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బోయ మూర్తి, కోతుల ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (ON THE FILE OF THE HON'BLE FAMILY COURT JUDGE) ANANTHAPURAMU

M.V.O.P. No: 286/2023

Between:
1.Madiga Chinna ...Petitioner
And
1.Uppatholla Hanumanthu and others ...Respondents

NOTICE TO RESPONDENT NO:1

To,
R1: Uppatholla Hanumanthu S/o Anjineyulu, Hindu, R/at D.No:5-25, Cheruvumaravapalli Village, Talupula Mandal, Sri Sathya Sai District.(R.C. owener of the Crime Vehicle Bolero bearing No:AP-21-AA-2349)

పై నెంబరు దావాలోని మొదటి ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 20/11/2024వ తేది నాటికి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణల ఉన్న యెడల తెలుపు కొనవలెను. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పి.చెన్నారెడ్డి,
వాదిపరం వకీలు, అనంతపురం.
సెల్:9440093880

IN THE COURT OF THE VII[th] ADDL. DISTRICT JUDGE, ANANTHAPURAMU

O.S. No: 27/2023

Between:
D.Jayachandra Reddy and 2 others ...Plaintiffs
V/S
K.Umadevi and 2 others ...Defendents

Notice To Defendant No:2

To
D2: Kondreddy Madhusudhan Reddy S/o Kondreddy Raja Reddy, aged about 54 years, Hindu, D.No:7-A, Yarraballi (V) H/o Bonthalapalli, Tanakallu Mandal, Sri Sathya Sai District.

పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 08/11/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.NAGARJUNA REDDY,
Advocate, Ananthapuramu.
Cell:9440874191

తొలగించిన విఒఎలను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

సత్యసాయి జిల్లాలో తొలగించిన విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని వారిపై రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 9 మండలాల నుంచి 83 మంది యానిమేటర్లను విధుల నుంచి తొలగించరాదని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. యధావిధిగా వీరందరినీ కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా హైకోర్టు ఇచ్చిన ఆర్టికల్ 226 ప్రకారం కంటిన్యూషన్ ఆర్డర్ కాపీని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సమర్పించారు. పీడీ స్పందిస్తూ ఆర్డర్ కాపీల ప్రకారం ఆయా మండలాల ఎపిఎంలకు తెలియజేసి అక్రమ తీర్మానాలు చేయకుండా ఆపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగేనాయక్, సుజాత, రామాంజనమ్మ, అశ్విని, వెంకటరాముడు, వాసు నాయక్ చంద్రకళ, భార్గవి, హక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పులివెందుల సమీపంలో ఆర్‌టిసి బస్సు బోల్తా

25 మందికి గాయాలు
క్షతగాత్రుల్లో జిల్లావాసులు - అధికారుల పరిశీలన

లోయలో పడిన బస్సు

ప్రజాశక్తి-పులివెందుల రూరల్ (వైఎస్‌ఆర్ జిల్లా)

వైఎస్ఆర్ జిల్లా పులివెందుల సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఆర్‌టిసి పల్లెవెలుగు బస్సు 30 అడుగుల లోయలో పడింది. కదిరి నుంచి పులివెందులకు వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో 25 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పులివెందుల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కదిరి నుంచి బయల్దేరిన బస్సు పులివెందుల సమీపంలోని డంపింగ్ యార్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో డ్రైవర్ బ్రేకులు వేశారు. బస్సు స్కిడ్ అయి చెట్లను తాకుతూ పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. విషం తెలుసుకున్న ఆర్‌టిసి, డిఎస్‌పి మురళి నాయక్, సిఐ జీవన్ గంగానాథ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో క్షతగాత్రులను వెంటనే 108 వాహనం ద్వారా పులివెందుల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రయాణికులు కొంతమందికి చేతులు విరిగి, మరి కొంతమందికి నడుములు, మరి కొంతమందికి గాయాలయ్యాయి. కండక్టర్ నీరుదామణికి నడుముకు సంబంధించి ఎక్కువగా నొప్పి ఉండడంతో ఆమెకు చికిత్స చేశారు. కదిరికి చెందిన షేక్ షావూర్ జశాకు ఎడమ చేయి విరిగింది. ముదిగుబ్బ మండలానికి చెందిన వెంకట శివమ్మకు భుజం విరిగింది, మరి కొంతమందికి గాయాలయ్యాయి. ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ కిషోర్ పరామర్శించారు. బాధితులకు మెరుగైఏన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. బస్సు లోయలో పడిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా డ్రైవర్ గంగిరెడ్డి పోలీసు స్టేషన్‌లో లొంగిపోయారు.

మెరుగైన వైద్యం అందించండి : ఆర్‌డిఒ

బస్సు బోల్తా ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పులివెందుల ఆర్‌డిఒ అన్నపూర్ణ ప్రత్యూష భానుశ్రీ, తహశీల్దార్ నజీర్ అహ్మద్, ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ ప్రవీణ్ పరామర్శించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

రక్షణగోడ నిర్మించండి

ప్రజాశక్తి బత్తలపల్లి

భారీ వర్షాల వల్ల గొట్లూరు చెరువు,పోట్లమర్రి వాగులునుండి ప్రవహించే వర్షపు నీరు పొలాలపై ప్రవహిస్తోందని ఈ నేపథ్యంలో వాగు సమీపంలోని పొలాలకు రక్షణ గోండ నిర్మించాలని పలువురు రైతులు కోరారు. బుధవారం మండలంలోని వేల్పుమడుగు వద్ద ప్రవహిస్తున్న చిత్రావతి నది నీటిని టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి సురేంద్ర నాయుడు, ఇరిగేషన్ డిఈ మహేశ్వర్ రెడ్డి, ఏఈ నాగభవ్య, టిడిపి నాయకులు కేశవరెడ్డి, నాగార్జున రెడ్డి, ముత్యాలు, శివయ్య తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురిసిన వర్షానికి చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నీరు పంట పొలాల్లోకి వస్తున్నాయని అన్నారు. అదేవిధంగా వేల్పుమడుగు నుంచి సంగాలకు వెళ్లే దారిలో చిత్రవతి నది ప్రవహిస్తోందని అన్నారు. అటువైపున గ్రామానికి చెందిన పలువురి రైతుల పొలాలు ఉన్నాయని అక్కడికి వెళ్లడానికి బ్రిడ్జిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అప్పరాచెరువు చెరువుకు భారీగా నీరు వస్తుండడంతో వర్షపునీరు గ్రామంలోని పలువురు సాగుచేసిన పంట పొలాలపై ప్రవహిస్తుండడంతో సాగు చేసిన పంటలు దెబ్బతింటున్నాయని రక్షణ గోడ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి : జేసీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఎన్.హెచ్ 342, ఎన్‌హెచ్ 716 జి, జాతీయ రహదారులు , గ్రీన్ ఫీల్డ్ బెంగళూరు కడప విజయవాడకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఆయా మండలాల్లో జరిగిన పురోగతి పెండింగ్ పనులపై ఆరా తీశారు. జిల్లాలోని ఎన్‌హెచ్ 342,(ముదిగుబ్బ- కోడూరు) 716జి- బి. కొత్తపల్లి - గోరంట్ల - హిందూపూర్) , 544 జీ (బెంగళూరు కడప విజయవాడ), కు సంబంధించిన అవార్డు పాస్ చేసిన భూములకు ఎన్ హెచ్ యాక్ట్ ప్రకారం భూ సేకరణ అంశాలలో ఎలాంటి జాప్యం వహించరాదని సూచించారు. పుట్టపర్తి, కప్పల బండ, పెడబల్లి, గోరంట్ల, గౌని వారి పల్లి , ముత్యాల చెరువు, కదిరి గ్రామాల్లో సమస్యలు ఉన్నందున ఆయా ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత భూ లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. నష్టపరిహారం చెల్లింపు అంశంలో ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలకు సూచించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, కదిరి శర్మ, పెనుగొండ ఆనంద్, ధర్మవరం ఆర్డీవో మహేష్‌తో పాటు నేషనల్ హై భూసేకరణ విభాగం ఎస్. ఎ.మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

మండల పరిధిలోని మామిళ్ళకుంట దళితవాడలో మౌలిక వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కొత్తచెరువు ఎంపీడీవోకు బుధవారం అందజేశారు. గ్రామంలోని దళిత కాలనీలో మురుగునీరు తొలగించి, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కాలనీలో సుమారు 10 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు కావడంతో గుంతలుగా ఏర్పడి వర్షపు నీరు నిలిచి విద్యుత్ సరఫరాను అంతరాయం కలుగుతోందన్నారు. వృద్ధులు, పిల్లలు, వికలాంగులు, ఆ సౌకర్యాలకు గురి అవుతున్నారని అన్నారు. స్పందించిన ఎంపిడిఒ మాట్లాడుతూ మురుగునీరు రెండు రోజుల్లో తొలగించి , వీధిలైన్లు ఏర్పాటు చేసి శాశ్వతంగా మురుగునీరు పరిష్కారం కోసం పది రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కోశాధికారి సాకే వెంకటేశులు, కార్మిక కర్షక భవన్ ఆఫీస్ కార్యదర్శి సిద్దు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మహిళా కార్మిక సంఘం కార్యదర్శి రమాదేవి, కాలనీవాసులు కామాక్షి , లక్ష్మక్క , పోతక్క , చిన్న నాగమ్మ , గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దుకాణాల తొలగింపు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. బుధవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య సిబ్బందితో కలిసి వెళ్లి నదీ తీరం వెంబడి అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను సైతం శుభ్రం చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారని పుట్టపర్తి పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అలాగే ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఎవరైనా చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డిని తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

పోలీసు శాఖ పనితీరుపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పెనుకొండ పోలీసులు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పుట్టపర్తి పోలీసులు

ప్రజాశక్తి - పెనుకొండ

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు బుధవారం పోలీసులు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గ్లోబల్ జెన్ స్కూల్‌కి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులకు పెనుకొండ ఎస్ఐ వెంకటేశ్వర్లు పలు విషయాలు వివరించారు. పోలీసు స్టేషన్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్ వ్యవస్థ, డయల్ 100, సైబర్ క్రైమ్, డ్రగ్స్, గంజాయి, ప్రమాదాల నివారణ, ప్రజల భాగస్వామ్యం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా కియా ఇండస్ట్రియల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గుట్టూరు హైస్కూల్ కి చెందిన 9వ తరగతి విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్ఐ రాజేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడు, ఉపాధ్యాయులు తిప్పేస్వామి , వెంకటేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: పోలీసుల అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ లింగన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. గోరంట్ల మండలం గుమ్మయగారిపల్లి ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎన్సిసి విద్యార్థులు అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుల అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారురు. అనంతరం పుట్టపర్తి రూరల్ స్టేషన్లో రికార్డులను ఏ విధంగా వినియోగిస్తారు, రౌడీ షీటర్లు, ఎఫ్ఐఆర్, స్టేషన్లోని రికార్డులు, అరెస్ట్ అయిన వారి వివరాలు, కేసు పెండింగులు, విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ప్రసాద్, భరత్ సిబ్బందితోపాటు ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎన్సిసి అధ్యాపకురాలు, జరీనా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని కస్తూరి బా గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులతో పోలీసులు బుధవారం ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డయల్ 100, 112 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ నాగరత్న, పెనుగొండ సిఐ, ఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ బాబు పోలీస్ స్టేషన్ అడ్మినిస్ట్రేషన్ వివరాలను, డయల్ యువర్ 100, సైబర్ క్రైమ్ తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలీస్ సంస్కరణ దినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థినుల మధ్య బుధవారం నిర్వహించారు. సిఐ శ్యామ రావు మాట్లాడుతూ బాలికలకు సమాజంలో ఎలా మెలగాలి వ్యక్తుల పట్ల ఎలా ప్రవర్తించాలి పోలీసులకు సమాచారం ఎలా ఇవ్వాలి అన్న దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రమణప్ప, ప్రధాన ఉపాధ్యాయులు రమాదేవి, పీడీ రేఖ సాయినాథ్ రెడ్డి స్కూల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **గుడిబండ**

పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుడిబండ పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ బాలుర విభాగంలో గుడిబండ రవీంద్ర విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం నిలిచారు. గుడిబండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలువగా, గుడిబండ మండలం కరికెర కేజీబీవీ పాఠశాల విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ విజేతలను ఈసందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్, గుడిబండ ఎస్ఐ మునిప్రతాప్, గుడిబండ రవీంద్ర విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు చిత్తయ్య, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదతరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - లేపాక్షి

మండల పరిధిలోగల మైదుగోళం గ్రామం వద్ద ట్రాక్టర్, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతిచెందింది. మండలానికి చెందిన హసీనాబీ, ఆమె భర్త రియాజ్ కర్నాటక ప్రాంతం డి పాల్యం నుంచి లేపాక్షి మండలం మైదుగోళం గ్రామానికి ద్విచక్రవాహనంలో వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో హసీనాబీ అక్కడికక్కడే మృతిచెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ సర్ఫుద్దీన్ తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలంలోని వేమన స్వామి గుడి వెనకాల ఉన్న దశరథ నాయుడుకు చెందిన పొలంలో నల్లచెరువు గ్రామానికి చెందిన జి వెంకటేష్ అనే వ్యక్తి ఉరి వేసుకుని మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య అయిన యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులుతెలిపారు.

మృతుని ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - రొద్దం

మండలంలో రెండు రోజుల క్రితం హత్యకు గురైన వ్యక్తి ఆచూకీ అభ్యమైందని ఎస్ఐ నాగేంద్ర బుధవారం తెలిపారు. మృతుడు పరిగి మండలం ధనాపురానికి చెందిన కురుబ రమేష్‌గా గుర్తించినట్లు ఆయన తెలిపారు. అయితే హత్య ఎందుకు చేపట్టారు ఎవరు చేపట్టారు అనేది ఇంకా తేలాల్సి ఉందని తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - తనకల్లు

మండల పరిధిలోని కోటపల్లి, గ్రామంలో నిల్వ ఉంచిన కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గోపీ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 184 హైవార్డ్స్, చీర్స్ విస్కీ 90 ఎం.ఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగికి గాయాలు

ప్రజాశక్తి - తలుపుల

తలుపుల సచివాలయం 2లో విధులు నిర్వర్తిస్తున్న హార్టికల్చర్ అసిస్టెంట్ ఎం.నిహారిక రోడ్డు ప్రమాదంలో గాయపడింది. తన విధులలో భాగంగా గంజివారిపల్లి నుండి తలపులకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు.

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్

గత నెల 27న ఆత్మహత్య చేసుకున్న ఉదయ్ కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి మృతుడి సోదరుడు శ్రీనాథ్ మాట్లాడుతూ పోలీసులు వేధింపులు తాళలేక గత నెల 27న కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గ్రామానికి చెందిన తన సోదరుడు ఉదయ్ చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ ఆత్మహత్యకు సంబందించి పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ నిర్వహించారన్నారు. అప్పటినుంచి ఇప్పటిదాకా ఎలాంటి పురోగతి లేదన్నారు. ఈవిషయంపై పోలీసులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉదయ్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మృతుని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు .

సమస్యను వివరిస్తున్న పోలీసులు

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

ప్రజాశక్తి-సోమందేపల్లి

తల్లిదండ్రుల మీద కోపంతో సోమందేపల్లికి వచ్చిన ధర్మవరం లోని వైయస్సార్ కాలనీకి చెందిన బాలుడిని ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు. స్థానిక వైయస్సార్ సర్కిల్లో ఒంటరిగా ఉన్న బాలుడిని గుర్తించిన హోంగార్డు హరి వివరాలు సేకరించి స్టేషనుకు తీసుకు వెళ్ళాడు. బాలుడు తల్లిదండ్రుల మీద చిన్నపాటి కోపంతో ఒంటరిగా వచ్చినట్లు తెలుసుకున్న పోలీసులు వివరాలు సేకరించి బాలుని విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో వారు స్టేషన్‌కు వచ్చి వారి అబ్బాయిని తీసుకుని వెళ్లారు.

బందోబస్తు నడుమ మండలమీట్

ప్రజాశక్తి - చిలమత్తూరు

భారీ బందోబస్తు నడుమన చిలమత్తూరు మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. గతం రెండు సమావేశాల నిర్వహణ సమయంలో రాజకీయంగా గొడవ జరిగిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో వైసిపి, టీడీపీ వర్గీయుల మధ్య గొడవ జరుతాయో అని ముందస్తుగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉదయం నుండే మండల కేంద్రంలో పోలీసులు భారీగా మోహరించారు. చిలమత్తూరు, లేపాక్షి, పరిగి, హిందూపురానికి సంబందించి ఎస్ఐలు, సిఐ, డీఎస్పీ లు బందోబస్తు నిర్వహించారు. 11 గంటలకు సమావేశం ప్రారంభం అయింది. సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ కలసికట్టుగా పనిచేసి మండల అభివృద్ధికి కషి చేయాలన్నారు.

రోడ్డు నిబంధనలను పాటించండి

ప్రజాశక్తి-పెనుకొండ

రోడ్డు నిబంధనలను విధిగా పాటించాలని పెనుకొండ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆటో డ్రైవర్లకు సూచించారు. ఈ మేరకు ఆయన మండలంలోని ఆటో డ్రైవర్లతో బుధశారం సమావేశం నిర్వహించారు. రైల్వే స్టేషన్ లో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు అనవసరంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. రైల్వే స్టేషన్లో రైలు ఆగిన సందర్భంలో దిగే ప్రయాణికులను గమనించాలన్నారు.

వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దు

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ పట్టణంలో ఉన్న చికెన్ దుకాణదారులు చికెన్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దని నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చికెన్ షాపుల నిర్వహణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చికెన్ షాప్ యాజమానుదారులకు ప్రజారోగ్యం దృష్ట్యా చికెన్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయొద్దని సూచించారు. ప్రతి దుకాణంలోనూ ప్రజారోగ్యానికి అనుగుణంగా నిర్వహణ ఉండాలన్నారు. చికెన్ వ్యర్థాలను వారికి సంబందించిన వాహనం ద్వారా తొలగించి పట్టణ పరిశుభ్రతకి సహరించాలన్నారు.

ప్రాణాలను నిలిపే రక్తదానం : ఎస్పీ

జ్ఞాపికను అందిస్తున్న ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ప్రమాద సమయంలో చేసే రక్తదానం ప్రాణాలను నిలుపుతుందని ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, కదిరి ప్రాంతాల నుంచి యువత స్వచ్ఛంధంగా పాల్గొని 100 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ సమాజ భద్రత, రక్షణ క్రమంలో పోలీసులు ప్రాణ త్యాగం చేస్తున్నారని, అలాంటి వారిని స్మరించుకుంటూ అమర వీరుల దినోత్సవాలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే రక్తదాన శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. వీటితో పాటు ప్రజలు, విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. హెల్మెట్ లేకుండా వేగంగా వాహనాలు నడపరాదన్నారు. గంజాయి, మద్యం తదితర వ్యసనాలను దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్, ఎస్ఐ విజయకుమార్‌తో పాటు .జీజీహెచ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన

పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఇటుకలపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్కెయు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షుడు నాగశివారెడ్డి, కార్యదర్శి వంశీ, సండే, బండేష్, రాముడు, గణేష్ మోహన్, చంద్రా నాయక్, శాంతిరాజ్, హర్ష, హరి, విలియమ్స్, వెంకటేష్, అక్షయ్, సతీష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర"పై వ్యాసరచన పోటీలు

జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం వివిధ పాఠశాలల్లో సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అన్న అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, అవగాహన సదస్సులు నిర్వహించారు. సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు.

రైల్వే సమస్యల పరిష్కారంపై స్పందించండి : ఎంపి

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం జిల్లాలో రైల్వే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవలని పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కోరారు. రైల్వే సమస్యలపై సికింద్రాబాద్, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ బెంగళూరు ప్యాసింజర్‌ను అనంతపురం వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు వచ్చిన కాపీని ఆయనకు అందించారు. దీనిని త్వరలో ప్రారంభిస్తామని రైల్వే జిఎం ఎంపీకి తెలియజేశారు. రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను అనంతపురం స్టేషన్‌లో నిలిపాలని ఎంపీ కోరారు. అనంతపురం రైల్వేస్టేషన్లో లిఫ్ట్ పనులను పూర్తి చేయాలన్నారు. కిసాన్ రైల్ ను ప్రారంభించాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

ఉరవకొండ : చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీడీవో రవి ప్రసాద్ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కమిటీ ఛైర్మన్ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించారు. అలాగే అజెండాలోని అంశాలను ఆమోదించారు. ఎంపిడిఓ ఆసుపత్రిని వీలైనంత త్వరలో నూతన భవనం లోకి మార్చాలని వైద్యులకు సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు పావని, వెంకటేష్ నాయక్, సర్పంచి శివమ్మ, నాయకులు రామప్ప, అశోక్ కుమార్, పాల్గొన్నారు.

మురుగు తొలగింపు

రొద్దం : మండలంలోని చినుకోటపల్లిలో పేరుకుపోయిన మురుగు, ముళ్ళ కంపలను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల క్రితం ప్రజాశక్తిలో పడకేసిన పారిశుధ్యం అనే శీర్షిక ప్రచురితమైన కథనానికి అధికారులు స్పంఇంచారు. పంచాయతీ కార్యదర్శి గోవిందప్ప ఆధ్వర్యంలో పంచాయతీ వర్కర్లు దాదాపు రెండు మూడు సంవత్సరాల నుంచి పూడుకపోయిన మురుగు కాలువలను, మట్టిని తొలగించి కాలువల శుభ్రపరిచారు. అదేవిధంగా కాలువలో ఉన్న పెద్దపెద్ద ముళ్ల కంపలను తొలగించి శుభ్రం చేశారు.

కౌలురైతుల గుర్తింపు కార్డులతో ప్రయోజనం

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మద్దిలేటి

ప్రజాశక్తి -అనంతపురం

రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు అందిస్తున్న కౌలు గుర్తింపు కార్డుతో ప్రభుత్వం అందించే సాయం పొందే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మద్దిలేటి తెలిపారు. బుధవారం చియ్యేడు, పూలకుంట రైతు సేవాకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అనంతపురం రూరల్ మండల వ్యవసాయ అధికారిణి జె.శశికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మద్దిలేటి మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి పంటల్లో రైతులు అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. అనంతరం రైతులకు మట్టి పరీక్ష ఫలితాలు, కౌలు రైతు గుర్తింపు కార్డులను అందించారు. ఈ కార్యక్రములో వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ, అలేఖ్య, రైతు సేవాకేంద్రం సహాయకులు శ్రావణి, కవిత, రైతులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోందిలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

టిడిపిలో చేరుతున్న పలు కుటుంబాలు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి మడకశిర రూరల్

మండల పరిధిలోని తురకవాండ్లపల్లి వైసీపీ నాయకులు బుధవారం టిడిపిలో చేరారు. మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సమక్షంలో బుడ్డప్ప, జయ రామప్ప, ఫక్రుద్దీన్, సోమకుమార్, రామాంజనేయులు, ఆంజనేయులు, చిత్ర శేఖర్, హనుమంతరాయప్ప, తిప్పేస్వామితోపాటు పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరికి గుండుమల తిప్పేస్వామి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

పోలీసు అమరవీరుల కుటుంబాలను పరామర్శించే కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కుటుంబాన్ని ఎస్పీ రత్న బుధవారం పరామర్శించారు. చంద్రశేఖర్ విధి నిర్వహణలో నక్సలైట్లు కాల్పుల్లో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఎస్పీ బుధవారం చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి తల్లి నారాయణమ్మ, , కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, సిఐ సునీత సిబ్బంది పాల్గొన్నారు.

నార్పల సబ్‌స్టేషన్‌లో పేలిన ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి-నార్పల

స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం మధ్యాహ్నం సిటీ ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పెద్దశబ్దంతో పేలిపోయి మంటలు చెలరేగాయి. సబ్ స్టేషన్‌లో ఉదయం నుంచి ఉద్యోగులు, కార్మికులు మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ సరఫరా ఆన్ చేయగానే ఒక్కసారిగా పెద్దశబ్దంతో పేలిపోయి మంటలు చెలరేగాయని విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు, కార్మికులు తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని మంటలు అదుపులోకి రాగానే కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి నూతన సిటీని అమర్చి విద్యుత్ సరఫరా చేస్తామని లైన్‌మెన్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు

రోడ్డు ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి - చిలమత్తూరు

కొడికొండ చెక్పోస్ట్ లోని సమర్థనం ట్రస్ట్‌కు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ సంస్థలో పని చేసే సిబ్బంది ఎంపిడిఒకు రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో మంది దివ్యాంగులకు విద్యతో పాటు ఉపాధిని కల్పిస్తున్న సంస్థకు రోడ్డు లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే స్పందించి సంస్థకు కొడికొండ చెక్ పోస్టు నుంచి సమర్థనం ట్రస్ట్ వరుకు రోడ్డు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బిటిపిలో గంగపూజ

హాజరుకానున్న ఎమ్మెల్యేలు అమిలినేని, కాలవ

కళ్యాణ్ దుర్గం రూరల్

ఎగువన కురిసిన భారీ వర్షాలకు కళ్యాణదుర్గం ప్రాంత జీవనాడి అయిన భైరవాతిప్ప ప్రాజెక్టులో నీటి మట్టం పూర్తిస్థాయికి చేరడంతో గురువారం ఉదయం ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులు బిటిపి వద్ద గంగమ్మకు జలహారతి ఇచ్చి కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేస్తారని ఎమ్మెల్యే సురేంద్రబాబు కార్యాలయ ప్రతినిధి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి సీనియర్ నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

అభ్యంతరాలు ఉంటే తెలపండి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న గ్రేడ్-3 ఎఎన్ఎంలకు ఉద్యోగోన్నతి కల్పించడంలో భాగంగా వారి సీనియారిటీ లిస్టును అనంతపురం జిల్లా అధికారిక వెబ్‌సైట్ ananthapuramu.ap.gov.inలో, సంబంధిత అధికారులకు మెయిల్స్ ద్వారా పంపినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఈబి దేవి బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లిస్టుపై ఏవైనా విన్నపాలు, అభ్యంతరాలు ఉంటే సదరు ఎఎన్ఎంలు ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించవలసినదిగా డిఎంహెచ్ఒ తెలిపారు.

టపాసుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయొద్దని వినతి

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టపాసుల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమేష్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ మహబూబ్ బాషాకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యాసంస్థల వద్ద టపాసుల విక్రయాలు జరపకూడదని నిబంధన లు ఉన్నా కొందరు దుకాణాల నిర్వాహకులతో లాలూచీపడి అనుమతి మంజూరు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, హైస్కూల్ హెచ్ఎంను ప్రశ్నిస్తే నిర్లక్ష్య ధోరణిలో సమాధానం ఇచ్చారన్నారు. టపాసుల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అనుమతిస్తే విద్యార్థి సంఘాలను కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు చరణ్, సాయి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులుగా పయ్యావుల మోహన్, ఉపాధ్యక్షులుగా మైలాపూర్ తిప్పేస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న చౌకధాన్యం డిపోల డీలర్లతో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా రేషన్ డీలర్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ మునివేలు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే నిత్యావసర సరుకులను గ్రామాల్లో రేషన్‌కార్డుదారులకు సకాలంలో సక్రమంగా అందించాలన్నారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవనిన్నారు. డీలర్ల సంఘం కోశాధికారిగా ప్రభయ్య, కార్యదర్శిగా ఆనంద్, సభ్యులుగా హనుమంతు, భాస్కర్, తదితరులను ఎన్నుకున్నారు.

మాధవ్.. నోరు అదుపులో పెట్టుకో...

శింగనమల : మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిడిపి అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ప్రాధాన్యత క్రమంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వారిని, మహిళలను తక్కువ చేసి అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇకపై ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడితే జిల్లాలో తిరగలేవని హెచ్చరించారు.